

geetha krishna a.s.
creative film maker

Logo

## గీతాకృష్ణ యాడ్విన్ ఫిలిమ్ ద్వారా రూపొందించే భారీ డాక్యూ ఫీచర్ ఫిలిమ్

# 'మై కంట్రీ ఇండియా టైమ్ క్యాప్సుల్'

యాడ్విన్ ఫిలిమ్ సంస్థను నెలకొల్పిన దర్శక నిర్మాత గీతాకృష్ణ సమగ్ర సమాచారంతో 65 గంటల వ్యవధికి పైగా ప్రదర్శితమయ్యేలా 'మై కంట్రీ ఇండియా టైమ్ క్యాప్సుల్' టైటిల్‌తో డాక్యూ ఫీచర్ ఫిలిమ్‌ని ఈ సంస్థద్వారా రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

గీతాకృష్ణ గతంలో రూపొందించిన 'కోకిల' ప్రయోగాత్మక చిత్రంగా హిట్టయింది. నాగార్జున నటించిన 'సంకీర్తన' నంది అవార్డు పొందిన చిత్రంగా గుర్తింపు పొందాయి. కీచురాళ్లు, ప్రియతమా, ద్విభాషా చిత్రం 'టైమ్', 'సర్వర్ సుందరంగారి అబ్బాయి, కాఫీబార్, కాఫీషాప్, నిమిడంగల్ చిత్రాలు ఈయన దర్శకత్వంలో రూపుదిద్దుకున్నవే.

'మై కంట్రీ ఇండియా టైమ్ క్యాప్సుల్' విషయానికివస్తే స్వతంత్రం వచ్చాక మన దేశంలోని 32 రాష్ట్రాలలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంకి సంబంధించిన సమగ్ర సమాచారం ఒక ఫీచర్ ఫిలిమ్ తరహాలో ఉండేలా రూపొందించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆర్థిక, సాంస్కృతిక, సామాజిక, పారిశ్రామిక తదితర రంగాల్లో స్వయం సమృద్ధిని ఎలాసాధించిందో వివరిస్తూ ఆ రాష్ట్రం అభివృద్ధికి మైలురాళ్లుగా నిలిచిన కీలక అంశాలును కూడా స్పృశిస్తూ కలర్‌ఫుల్‌గా ఆసక్తికరంగా కనిపించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా స్వతంత్రం వచ్చాక ఇండస్ వ్యాలీ నుంచి భారతదేశం ఇప్పటివరకు ఏ విధంగా అభివృద్ధి సాధించిందో కూడా స్పృశిస్తున్నారు.

''దేశంలోని సాంఘిక సమతుల్యాన్ని, భారతీయుల దేశభక్తి, స్వతంత్రేచ్ఛని కూడా పొందుపరుస్తూ టూరిజం, ఆర్థిక అంశాల్లో అభివృద్ధిని కూడా పొందుపరుస్తూ యువతరానికి స్ఫూర్తినిచ్చేలా చేయడమే ఈ చిత్ర నిర్మాణంలోని ప్రధాన ఉద్దేశ్యం'' అన్నారు గీతాకృష్ణ లోగోని ఆవిష్కరిస్తూ.

''ఇంత పెద్ద నిడివితో ఒక దేశం అందులోని రాష్ట్రాల గురించి వివరించే డాక్యూ ఫీచర్ ఫిలిమ్‌ని 65 గంటల వ్యవధికి పైగా ప్రదర్శితమయ్యేలా రూపొందించడం అనేది ప్రపంచంలోనే తొలి ప్రయోగం. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంకి సంబంధించిన అన్ని అంశాలు రెండేసి గంటలు చొప్పున, దేశం మొత్తం గురించి మరో రెండు గంటలు సమయం వుండేలా సమగ్రంగా చూపించడం వలన దేశం గురించి, రాష్ట్రాల గురించి ముందు తరాల వారికి కూడా స్ఫూర్తినిచ్చేలా వుంటుంది" అన్నారు ఎ.ఎస్.గీతాకృష్ణ.

''చక్కని విలువలతో కూడిన ఈ భారీ ప్రాజెక్ట్ రూపకల్పనలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ పూర్తి సహకారం అందించడానికి ముందుకు రావడం ఆనందకరమైన విషయం. అంతేకాదు వివిధ కార్పొరేట్ సంస్థలు కూడా సహాయ సహకారాలు అందిస్తున్నాయి. పలువురు చరిత్రకారులు, పరిశోధకులు, విద్యావేత్తలు,సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు ఈ ప్రాజెక్ట్‌లో పాలుపంచుకునేందుకు ఆహ్వానిస్తున్నాం. వీరందరి సూచనలు, సలహాలతో చక్కని సాంకేతిక విలువలు ఉండేలా డాక్యూ ఫీచర్ ఫిలిమ్ రూపుదిద్దుకుంటోంది ఇందుకోసం దేశం నలుమూలల నుంచి ఒకే సారి పనిచేసేలా వివిధ యూనిట్లు నెలకొల్పాం" అన్నారాయన.

''అనేక ప్రత్యేక ఆకర్షణలతో రూపొందే 'మై కంట్రీ ఇండియా టైమ్ క్యాప్సూల్'ని జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేయడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ భారీ ప్రాజెక్ట్‌కు అవసరమయ్యే నిధులు సమకూరుస్తామని ప్రముఖ సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ విషయంలో మాయాడ్విన్ సంస్థ వారితో సంప్రదింపులు జరుపుతోంది" అని చెప్పారు గీతాకృష్ణ.

- ఎ.ఎస్.గీతాకృష్ణ

Flat # 1208, Block : Ruby, My Home Jewels, Madinaguda, Miyapur, Hyderabad
Mob: 98490 62184 | email: ceo@adwinfilm.com | www.adwinfilm.com